సాక్షి
విశాఖపట్నం

గురువారం। 10। అక్టోబర్। 2024



భావితరం.. బడికి దూరం

జిల్లాలో విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు. యూ డైస్ ప్లస్‌లో నమోదైన **గణాంకాలే ఇందుకు తార్కాణం.** IIలో



సీ కయాకింగ్ జట్టు ఎంపిక

సీ కయాకింగ్ రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలు రుషికొండ తీరంలో బుధవారం ఉత్సాహంగా సాగాయి. IIలో



నాన్నే సూపర్ హీరో

హీరో సుధీర్‌బాబు IIలో

న్యూస్‌రీల్

విద్యాలక్ష్మిగా కనకమహాలక్ష్మి



శ్రీపుష్పయాగం పూజలో విద్యాలక్ష్మిగా సిరులతల్లి

డాబాగార్డెన్స్: శరన్నవరాత్రి **మహోత్సవాల్లో** భాగంగా కనకమహాలక్ష్మి **అమ్మవారు** బుధవారం విద్యాలక్ష్మి అలం**కరణలో భక్తులకు** దర్శనమిచ్చారు. అమ్మవారికి శ్రీపుష్పయాగం పూజ నిర్వహించారు. సింబియాసిస్ అధినేత ఒ.నరేష్‌కుమార్ రూ.55వేలు చెల్లించి పుష్ప యాగంలో పాల్గొన్నారు. అమ్మవారికి అలంక రించిన పట్టు చీరలు లక్కీ షాపింగ్‌మాల్, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌వారు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. గురువారం అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమివ్వనున్నారని, లక్ష గాజులతో పూజ నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో శోభారాణి తెలిపారు.

సింహగిరిపై ఘనంగా ఆయుధపూజ



అప్పన్న ఆయుధాలకు పూజలు నిర్వహిస్తున్న పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు

సింహాచలం : సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృ సింహస్వామి ఆలయంలో జరుగుతున్న విజ యదశమి మహోత్సవాల్లో భాగంగా మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. సిం హవల్లీ తాయారు సన్నిధిలో ఈ పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. స్వామి ఆయుధాలైన గధ, ధనస్సు, బాణం, కత్తి, పరశురామ గొడ్డలి, కైజార్ తదితర ఆయుధాలను ఉం చారు. విష్వక్సేణపూజ, పుణ్యాహవచనం, ఆయుధ దేవతా ఆవాహనం, ఆరాధన నిర్వహించారు. అనంతరం పూజలో ఉంచిన ఆయుధాలను సింహవల్లీ తాయారుకి అలంక రించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజ గోపాల్, పురోహిత్ అలంకారి కరి సీతారామా చార్యులు ఈ పూజ నిర్వహించారు. విజయద శమి వరకు సింహవల్లీ తాయారు సన్నిధిలోనే ఆయుధాలను ఉంచుతారు.

'హిందీ' అమలులో విశాఖ పోర్టుకు మూడో స్థానం



విజేతలకు బహుమతులందిస్తున్న పోర్టు డిప్యూటీ చైర్మన్ దూబే

సాక్షి, విశాఖపట్నం: అధికార భాష అమల్లో దేశంలోని ప్రధాన పోర్టుల్లో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ(వీపీఏ) మూడో స్థానంలో నిలిచిం దని డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబే తెలి పారు. కేంద్ర నౌకాయాన, పోర్టులు, జలమా ర్గాల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు పోర్టుల్లో అధికార భాషా ప్రయోగాన్ని ప్రోత్స హించడం, పర్యవేక్షించడంపై నిర్వహించిన హిందీ దినోత్సవ పక్షోత్సవాలు బుధవారంతో ముగిశాయి. పోర్టు అథారిటీ పరిపాలన కార్యా లయంలో జరిగిన ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడారు. భవిష్యత్‌లో హిందీ ప్రయోగంలో విశాఖ పోర్టు అగ్రస్థానంలో నిలిచే దిశగా అడు గులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలి చిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. చీఫ్ విజిలెన్స్ అధికారి స్వామి, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

కోర్సు కో-ఆర్డినేటర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మహారాణిపేట: కేజీహెచ్, ఏఎంసీలోని నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ సెంటర్‌లో కోర్సు కో–ఆ ర్డినేటర్ ఉద్యోగానికి అర్హుల నుంచి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నారు. నెలకు రూ.40 వేల జీతం చెల్లిస్తారు. నెల్స్ స్కిల్ ల్యాబ్‌లో పనిచే యాల్సి ఉంటుంది. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 18లోగా పరిపాలన కార్యాలయం, ఆంధ్రా మెడికల్ కాలేజీలో దరఖాస్తులు సమర్పించాలి. వివరాలు, దరఖాస్తు కోసం https://amc.edu.in/ ను సందర్శించాలని ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బు చ్చిరాజు ఓ ప్రకటనలో సూచించారు.

యథా రాజ తథా మేత



అవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నట్లు.. రాజకీయ నాయకులు పోస్టింగులకు డబ్బులు దండుకుంటే.. వారి అండదండలతో కీలక పోస్టింగులు దక్కించుకున్న అధికారులు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. ప్రజలకు సేవ చేయాల్సిన పోలీస్ అధికారులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. తాను నిర్మిస్తున్న విశాల భవంతికి అన్నీ సమకూర్చుకునే పనిలో ఓ సీఐ.. పాత పరిచయాలతో మరోసారి నెలవారీ మామూళ్లు షురూ చేసిన మరో సీఐ. గంజాయి బ్యాచ్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరిగే ఎస్ఐ... ప్రతీ రోజూ ఉదయం టంచన్‌గా ఓ నేత వద్ద హాజరువేసుకుని, తర్వాత కలెక్షన్లు మొదలె డుతోంది మరో సీఐ.. వీరి వసూళ్లతో ఆయా పోలీస్‌స్టేషన్లు అవినీతికి అడ్డాగా మారిపోయాయి. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు పోలీస్‌స్టేషన్లకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం:

- తాను నిర్మిస్తున్న భవంతికి కలెక్షన్లు మొదలెట్టిన ఓ సీఐ
- మరో సీఐ గంజాయి బ్యాచ్, క్వారీ యజమానుల నుంచి వసూళ్లు
- ఉదయాన్నే ఓ నేతకు సెల్యూట్ చేసి విధులకు వెళ్లే ఇంకో సీఐ
- మామూళ్ల మేత మేస్తున్న ఎస్ఐ
- ఏరికోరి పాత పోస్టింగుల్లోకి పలువురు

ఒక వైపు కూటమి నేతలు అందినకాడికి ఇసుక, మద్యం, అధికారుల పోస్టింగ్ వ్యవహారాల్లో జేబులు నింపుకుంటుంటే.. వారి సిఫారసులతో పోస్టింగ్‌లు దక్కించుకున్న అధికారులు అదే బాటలో పయనిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. పెందుర్తి నియోజకవర్గంలోని ఓ సీఐ విశా లాక్షినగర్‌లో నిర్మిస్తున్న తన సొంత ఇంటికి అవస రమైన సామగ్రిని.. స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చేవారికి అంటగడుతున్నారనే ఆరోపణలు న్నాయి. మరోవైపు క్వారీ యజమానులతో కుమ్మక్కై అక్రమాలకు సహకరిస్తూ.. భారీగా లబ్ధి పొందుతు న్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇక నర్సీపట్నం నియోజకవర్గంలోని సీఐ ఉదయం లేవ గానే అధికార పార్టీ నేత వద్ద హాజరు వేసుకుంటూ అక్కడి నుంచే ఎస్పీ టెలీ కాన్ఫరెన్స్‌కు సైతం హాజర వుతున్నట్టు తెలుస్తోంది. గతంలో అనకాపల్లి జిల్లాలో ఏ స్టేషన్‌లో అయితే నాలుగున్నరేళ్లు పోస్టిం గ్‌లో ఉన్నారో.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్టేషన్‌కు ఏరికోరి వేయించుకున్నారు మరో సీఐ. ఆయన వచ్చిన వెంటనే క్వారీ యజమానుల నుంచి భారీగా వసూళ్లకు తెగబడుతు న్నట్టు తెలుస్తోంది. సర్వీసు నిబంధనల మేరకు లూప్‌లైన్‌కే పరిమితం కావా ల్సిన ఓ ఎస్ఐ అయితే అధికార పార్టీ నేతల ఆమ్యామ్యాలతో కీలకస్టేషన్ దక్కించుకున్నాడు. మొత్తంగా యథా రాజ.. తథా మేమంటూ పోలీసు అధి కారులు భారీగా అవినీతికి పాల్పడుతుం డటం చర్చనీయాంశమైంది.

పాత పరిచయాలతో అక్రమాలకు తెర

అనకాపల్లి జిల్లాలోని మరో సీఐ గతంలో నగరంలో కీలక విభాగంలో పనిచేసిన సమయంలో బ్లాక్ ఆయిల్ సరఫరా చేస్తున్న ముఠా, రేషన్ మాఫియా ముఠా నుంచి భారీగా మామూళ్లు దం డుకున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అనకాపల్లి జిల్లా పరిధిలో నాలుగున్నరేళ్లు పనిచేసిన స్టేషన్‌లో ఇప్పుడు మరోసారి పోస్టింగ్ దక్కించుకు న్నారు. ఈ స్టేషన్ పరిధిలోని క్వారీ యజమాను లతో పాటు గంజాయి సరఫరా బ్యాచ్‌తో మంచి సంబంధాలు ఉన్న ఈ సీఐ.. మరోసారి అక్కడే పట్టుబట్టి మరీ పోస్టింగ్ దక్కించుకున్నారు. వచ్చిన వెంటనే పాత పరిచయాలతో అక్రమాలకు తెరలేపా రనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఆమ్యామ్యాలతో కీలక స్టేషన్‌కు ఎస్ఐ

గతంలో ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించిన సమయంలో గంజాయి వ్యవహారాల్లో హస్తం ఉందనే ఆరో పణలతో నాలుగు లైఫ్ ఇంక్రిమెంట్లలో కోత పడిన ఎస్ఐ.. ఇప్పుడు కీలకమైన స్టేషన్‌లో పోస్టింగ్ దక్కించుకోవడంతో పాటు గంజాయి, క్వారీ యజమానుల నుంచి మామూళ్లు మొదలు పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్వీసు నిబంధనల మేరకు ఆ ఎస్ఐని లూప్‌లైన్‌కే పరిమితం చేయాల్సి ఉన్నప్పటికీ.. అధికార పార్టీ నేతల ఆమ్యామ్యా లతో కీలకస్టేషన్ దక్కించుకున్నారు.

భవన నిర్మాణ ఖర్చంతా వసూళ్లు

పెందుర్తి నియోజకవర్గంలో పనిచేస్తున్న ఓ సీఐ నగరంలోని విశాలాక్షినగర్‌లో భారీ వాణిజ్య, నివాస భవంతి నిర్మిస్తున్నారు. గతంలో విజిలెన్స్ విభాగంలో పనిచేసిన సమయంలో ఆయన చేతివాటం ఒక రేంజ్‌లో ఉండేదనే విమ ర్శలున్నాయి. ఇప్పుడు ఆయన చేతివాటం దెబ్బకు సమస్య చెప్పుకునేందుకు బాధితులు భయపడే పరిస్థితి నెలకొంది. ఆయన నిర్మిస్తున్న భవంతి స్థలం విలువే కోట్లలో ఉంటుందని తెలు స్తోంది. మరికొన్ని కోట్లు వెచ్చించి ఇక్క భారీ భవంతి నిర్మిస్తున్నారు. నిర్మాణ ఖర్చు మొత్తం స్టేషన్‌కు వచ్చే బాధితులు, క్వారీ యజమానుల వద్దే వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ఎస్పీ కాన్ఫరెన్స్‌కూ అక్కడి నుంచే..

అనకాపల్లి జిల్లాలోని ఓ సీఐ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. గతంలో అదే స్టేష న్‌లో ఏకంగా నాలుగేళ్లు పనిచేసిన ఈ సీఐను.. ఏరికోరి మరీ అక్కడే వేయించుకున్నారో నేత. ఇందుకు కారణం ఆ నేత మాట తూ.చ. తప్పకుండా పాటించడమే. అంతేకాకుండా గం జాయి వ్యవహారంలో తనకు తెలిసిన సమాచారం మొత్తం ఆ నేత కుటుంబ సభ్యుల్లో ఒకరికి పూసగుచ్చినట్టు చెప్పడంతోపాటు వారి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నా రనే విమర్శలున్నాయి. గతంలోనూ గంజాయి రవాణాలో ఎవరు దొరికినా.. ఆ నేత కుటుంబ సభ్యుల్లో ముఖ్యుల నుంచి వచ్చే ఆదేశాల మేరకు తప్పించేవారనే ఆరోపణలున్నాయి. ఆ నేత ఇంటి వద్దకు ఉదయమే వెళ్లి సెల్యూట్ కొట్టి విధుల్లోకి ఎక్కే ఈ సీఐ.. ఏకంగా ప్రతి రోజూ ఎస్పీ నిర్వహించే కాన్ఫరెన్స్‌కు సైతం అక్కడి నుంచే హాజరవుతుండటం గమనార్హం.



పండగ రద్దీ

కిటకిటలాడిన రైల్వే స్టేషన్



సాక్షి, విశాఖపట్నం: నగరం పల్లెబాట పడుతోంది. దసరా పండగ చేసుకునేందుకు ప్రజలు సొంతూ ళ్లకు పయనమవుతున్నారు. విశాఖకు వచ్చే వారి కంటే నగరం నుంచి గ్రామాలకు వెళ్లేవారే అధికం గా ఉండటంతో.. ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. మరోవైపు ప్రైవేట్ బస్సులు ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని టికెట్ ధరలను రెట్టింపు చేశాయి. విమాన చార్జీలూ రెట్టింపయ్యాయి. అవసరానికి తగ్గట్లుగా ప్రత్యేక రైళ్లు వేయకపోవడం.. వేసిన స్పెషల్ రైళ్లు బైపాస్ మీదుగా వెళ్లిపోతుండటంతో ప్రయాణికులు ఉసూరంటూ బస్సులను ఆశ్రయి స్తున్నారు. దసరాకు ముందు 15 రోజుల నుంచి రద్దీని దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రాంతాలకు కేవలం 10 రైళ్లను నడుపుతోంది. అయితే ఇం దులో 8 రైళ్లు విశాఖకు రాకుండా దువ్వాడ మీదుగా రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దసరా రద్దీకి అను గుణంగా ఆర్టీసీ కూడా స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయడంలో విఫలమైంది.



రైలు ఎక్కుతున్న ప్రయాణికులు



ప్లాట్‌ఫాంపై వేచి ఉన్న ప్రయాణికులు

సాకులు చెప్పొద్దు.. ప్రణాళికతో పనిచేయండి

కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట: చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపుతూ పనుల్లో జాప్యం చేయడం సరికాదని.. మనసు పెట్టి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. లక్ష్యా లకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, ఇళ్ల నిర్మాణాల్లో ఊహించని పురోగతి సాధించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్, గ్రామీణ పథకాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం ఆయన అధికారులతో సమీక్ష చేశారు. నిర్మాణాల స్థితి గతుల గురించి ఆరా తీసిన ఆయన.. అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. రోజుకు 90 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ప్రణాళికాయుతంగా పని చేయాలని చెప్పారు. వచ్చే వారం నాటికి జీరో రిజల్ట్స్ లేఅవుట్ ఉండడానికి వీలులేదని.. అన్ని లేవుట్లలో పనులు జరగాల్సిందేనని నిర్దేశించారు. మండల, లేఅవుట్ల ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ పీడీ ఆళ్ల శ్రీనివాసు, ఏడీసీలు రమణమూర్తి, వర్మ, యూసీడీ పీడీ ఫణిరాం, హౌసింగ్ డీఈలు, ఏఈలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ఉపాధి కోర్సుల్లో నిరుద్యోగులకు శిక్షణ

అక్కిరెడ్డిపాలెం: నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో భాగంగా హెచ్‌పీసీఎల్ స్కిల్ డెవలప్ మెంట్ ఇన్‌స్టిట్యూట్‌తో ఎంవోయూ కుదుర్చుకు న్నామని షీలానగర్‌లోని బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఏడాది జనరల్ డ్యూటీ అసిస్టెంట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్టుఫోలియో మేకప్ ఆర్టిస్ట్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్, వేర్ హౌస్ డేటా ఫీడర్ ప్రొడక్షన్ మెషీన్ ఆపరేటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ సంద ర్భంగా వివరాలతో కూడిన బ్రోచర్‌ను హెచ్‌పీసీ ఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ సీఈవో అం డ్ సెక్రటరీ ఇంతియాజ్ హర్షద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శిక్షణ అనంతరం ప్రముఖ సం స్థల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ శిక్షణకు 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ పూర్తి చేసిన 18 నుం చి 28 ఏళ్ల లోపు ఉన్న యువతీ యువకులు అర్హు లన్నారు. మూడు నెలల పాటు ఇచ్చే శిక్షణలో ఉచి తంగా భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తా మన్నారు. సీనియర్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ కె.ఆర్. కిరణ్‌కుమార్, బొల్లినేని సిబ్బంది పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న హెచ్‌పీసీఎల్ ఇన్‌స్టిట్యూట్ సీఈవో ఇంతియాజ్

16న నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్

అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ

మహారాణిపేట: సాగునీటి సంఘాల ఎన్నికల సం దడి నెలకొంది. ఈ నెల 16న ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ చేస్తున్నారు. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఉత్తరాంధ్రలో మేజర్ ఇరిగేషన్‌లో మొత్తం 149 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయి. వీటి ద్వారా 3.33 లక్షల ఎక రాల ఆయకట్టకు నీరు అందిస్తున్నారు. మీడియం ఇరిగేషన్‌లో మొత్తం 99 నీటి వినియోగదారుల సం ఘాలు ఉండగా.. 1.67 లక్షల ఎకరాలకు నీరు అం దిస్తున్నారు. మైనర్ ఇరిగేషన్‌లో మొత్తం 1168 సం ఘాలు ఉండగా.. 3.96 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తున్నట్లు జలవనరుల శాఖ విశాఖ ప్రాంతీయ చీఫ్ ఇంజినీర్(సీఈ), విశాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీరు(ఎస్ఈ) శంబంగి సుగుణాకరరావు తెలిపారు. నీటి సంఘాల ఎన్ని కల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు వివ రించారు.

సరస్వతీ నమస్తుభ్యమ్



కనకమహాలక్ష్మి ఆలయంలో జరిగిన సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులు





కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

జిల్లాలో నవరాత్రి ఉత్స వాలు వైభవంగా జరుగుతు న్నాయి. బుధవారం మూల నక్షత్రం (అమ్మవారి జన్మ నక్షత్రం) కావడంతో సరస్వతీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించారు. దీంతో మండ పాలు కిటకిటలాడాయి. శ్రీ కనకమహాలక్ష్మి, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి తదితర ఆలయాల్లో సరస్వతీ దేవి పూజలు జరిగాయి.



కన్యకా పరమేశ్వరి ఆలయంలో సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులు

వేడుకగా అక్షరాభ్యాసం

సింహాచలం: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని సింహగిరిపై చిన్నారులకు సామూహిక అక్షరాభ్యా సాలు ఘనంగా జరిగాయి. స్వామి సన్నిధిలో పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులతో అక్ష రాలు దిద్దించారు. లక్ష్మీనారాయణ వ్రత మండ పంలో అర్చకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.



అక్షరాభ్యాసాలు చేస్తున్న తల్లిదండ్రులు

విజయవాడ-శ్రీకాకుళం రోడ్ మధ్య ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం: పండగల రద్దీ దృష్ట్యా విజయవాడ-శ్రీకాకుళంరోడ్-విజయవాడ మధ్య ఆయా తేదీల్లో స్పెషల్ రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. విజయవాడ-శ్రీకాకుళం రోడ్(07215) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10, 11, 12, 14, 15, 16, 17వ తేదీల్లో రాత్రి 8 గంటలకు విజయవాడలో బయల్దేరి తెల్లవారు 1.28 గంటలకు దువ్వాడకు, ఉదయం 5.30 గంటలకు శ్రీకాకుళం రోడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం రోడ్- విజయవాడ(07216) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ శ్రీకాకుళం రోడ్‌లో ఈ నెల 10, 11, 12, 13, 15, 16, 17, 18వ తేదీల్లో ఉదయం 6.30 గంటలకు బయల్దేరి ఉదయం 9.30 గంటలకు దువ్వాడకు సాయంత్రం 4 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

పలు రైళ్లకు అదనపు కోచ్‌లు

తాటిచెట్లపాలెం: పండగల వేళ పలు రైళ్లకు అదనంగా జనరల్, స్లీపర్ క్లాస్ కోచ్‌లను తాత్కాలికంగా జతచేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. విశాఖ-కోరాపుట్-విశాఖ(08546/08545) పాసింజర్ స్పెషల్‌కు ఈ నెల 17వ తేదీ వరకు, విశాఖ-భవానిపట్న- విశాఖ(08504/08503) పాసింజర్ స్పెషల్‌కు ఈ నెల 18 వరకు, విశాఖ-బ్రహ్మపూర్- విశాఖ(08532/08531) పాసింజర్ స్పెషల్‌కు ఈ నెల 17వ తేదీ వరకు, విశాఖ-రాయ్‌పూర్-విశాఖ (08528/27) పాసింజర్ స్పెషల్‌కు ఈ నెల 18 వరకు అదనపు కోచ్‌లను జతచేస్తున్నారు

అధిక ధరకు వంట నూనెలు విక్రయిస్తే చర్యలు

మహారాణిపేట : వంట నూనెలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని జేసీ పి.మయూర్ అశోక్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో నూనెలు విక్రయించే ట్రేడర్స్, టోకు వ్యాపారులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. వంట నూనెలను అధిక ధరలకు విక్రయించడం తగదన్నారు. నగరంలోని 13 రైతు బజార్లలో సన్ ఫ్లవర్ ఆయిల్ లీటర్ (గోల్డ్ డ్రాప్) రూ.128, (క్రిస్టల్) రూ.130, (ఫ్రీడమ్) రూ.132, పామ్ ఆయిల్ లీటర్ రూ.120లకు విక్రయించాలన్నారు. అలాగే టమాటా కిలో రూ. 50, కిలో ఉల్లిపాయలు రూ.32కు విక్రయించాలని ఆదేశించారు. డీఎస్‌వో వి.భాస్కర రావు, ఏఎస్‌వో కల్యాణి పాల్గొన్నారు.

భావితరం.. బడికి దూరం

జిల్లాలోని చంద్రంపాలెం జెడ్పీ హైస్కూల్‌లో 249 మంది విద్యార్థుల వివరాలు డ్రాప్‌బాక్స్‌లో ఉన్నాయి. వీరంతా ప్రస్తుతం ఎక్కడ చదువుతున్నారనే వివరాలు విద్యాశాఖ వద్ద లేవు. చంద్రంపాలెం పాఠశాలలో చదువుకుని వివిధ కారణాలతో బయటకు వెళ్లిన విద్యార్థులు.. మరేదైనా స్కూల్లో చేరారా? లేదా డ్రాప్ అవుట్‌గా మిగిలారా? అనేది గుర్తించడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారు. జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ యంత్రాంగం దీనిపై పట్టనట్లు వ్యవహరిస్తోంది. ఫలితంగా బడిలో ఉండాల్సిన చిన్నారులు బాల కార్మికులుగా మారిపోతున్నారు.

- జిల్లాలో 7 వేల మంది విద్యార్థులు డ్రాప్‌బాక్స్‌లోనే..
- వారంతా ఎక్కడ చదువుతున్నారో తెలియని అయోమయం
- యూ డైస్ ప్లస్ నమోదులో అంతా గందరగోళం
- బడి బయట పిల్లల గుర్తింపులో అలసత్వం
- 'ఆపరేషన్ స్వేచ్ఛ'పేరుతో కార్మిక శాఖ స్పెషల్ డ్రైవ్



బాల కార్మికుల గుర్తింపునకు సర్వే చేస్తున్న కార్మిక శాఖ బృందం

విశాఖ విద్య: జిల్లాలో విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. యు డైస్ ప్లస్‌లో నమోదైన గణాంకాలే ఇందుకు తార్కాణంగా నిలుస్తున్నాయి. సుమారు 7 వేల మంది విద్యార్థులు డ్రాప్ బాక్స్‌లో ఉండగా.. వీరిలో ఎంతమంది డ్రాప్ అవుట్ అయ్యారనేది తేలాల్సి ఉంది. విద్యా హక్కు చట్టం ప్రకారం 6-14 ఏళ్ల పిల్లలకు ప్రభుత్వం ఉచిత నిర్బంధ విద్య అందించాలి. కానీ జిల్లాలో వేలాది మంది పిల్లలు బడి బయటే ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇలాంటి అంశాలపై పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో బడిలో ఉండాల్సిన చిన్నారులు బయట కనిపిస్తున్నారు. కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందుల వంటి కారణాలతో వారంతా బాల కార్మికులుగా మిగులుతున్నారు.

వారంతా ఏమయ్యారో?

ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల పరిధిలో జిల్లాలో 1,387 పాఠశాలలు ఉండగా.. 2023-24 విద్యా సంవత్సరంలో 1 నుంచి 10వ తరగతి వరకు 3,94,334 మంది విద్యార్థులు చదువుకున్నారు. విద్యార్థుల లెక్క మరింత పక్కాగా సేకరించే క్రమంలో ప్రస్తుతం యూ డైస్ ప్లస్‌లో వివరాలను నమోదు చేస్తున్నారు. తాజా గణాంకాల మేరకు 2024-25లో జిల్లాలో 3,81,262 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక అంగన్‌వాడీలు, ప్రైవేట్ స్కూళ్లలో ప్రీ స్కూల్ పిల్లలు సుమారు 25 వేల వరకు ఉంటారు. ఈ లెక్కన గతేడాది కంటే బడిలో ఉన్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయినట్లు తేటతెల్లమవుతుంది. నాటి విద్యార్థులంతా ఏమయ్యారనేది తేలాల్సి ఉంది.

డ్రాప్ ఆటకు ముగింపేది?

ఒక స్కూల్ నుంచి బయటకు వెళ్లే విద్యార్థుల వివరాలు డ్రాప్ బాక్స్‌లోకి చేరుతాయి. మరో చోట చేరినప్పుడు డ్రాప్‌బాక్స్‌లో ఆ విద్యార్థి పేరు తొలగించాల్సి ఉంటుంది. అయితే ఈ విషయంలో కొన్ని ప్రైవేట్ యాజమాన్యాల వారి కారణంగా సమస్య జటిలమవుతోంది. జిల్లాలో సుమారు 7 వేల మంది విద్యార్థుల పేర్లు డ్రాప్‌బాక్స్‌లో ఉన్నాయి. చినగదిలి మండలంలో అత్యధికంగా ఉన్నారు. వీరంతా ఎక్కడైనా బడుల్లో చేరారా? లేదా డ్రాప్ అవుట్ మిగిలిపోయారా? అనేది అధికారుల వద్ద స్పష్టమైన సమాధానం లేదు.

నిద్రపోతున్న సమగ్ర శిక్ష

ఉచిత నిర్బంధ విద్యను పకడ్బందీగా అమలు చేసేలా సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగం పనిచేస్తోంది. కానీ, జిల్లా సమగ్ర శిక్ష అధికారుల వద్ద బడి బయట విద్యార్థులు ఎంత మంది ఉన్నారనే లెక్కలు లేవు. డ్రాప్ బాక్స్‌లో ఉన్న 7 వేల మందిలో వాస్తవంగా డ్రాప్ అవుట్ ఎంత మంది అనేది తెలిస్తే.. అలాంటి వారిని జిల్లాలోని చినగదిలి, భీమునిపట్నంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించే నేతాజీ సుభాస్ చంద్రబస్ ఆవాస్య విద్యాలయాల్లో చేర్పించే అవకాశం ఉంది. డ్రాప్ అవుట్ విద్యార్థులను సకాలంలో గుర్తించే విషయంలో సమగ్ర శిక్ష అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

బాల కార్మికుల గుర్తింపునకు స్పెషల్ డ్రైవ్

బడి ఈడు పిల్లలు బాల కార్మికులుగా మారిపోతున్నారని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వంటి సంస్థల ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మేల్కొంది. ఇందులో భాగంగానే 'ఆపరేషన్ స్వేచ్ఛ'పేరుతో కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికుల గుర్తింపు కోసం ప్రస్తుతం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 11 వరకు కొనసాగనున్న ప్రత్యేక బృందాల సమగ్ర సర్వేలో ఎంత మంది బాల కార్మికులను గుర్తించారనేది తేలనుంది.

నాన్నే సూపర్ హీరో

హీరో సుధీర్‌బాబు

ఎంవీపీకాలనీ: తాను హీరోగా నటించిన 'మా నాన్న సూపర్ హీరో' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెలుగు ప్రేక్షకులందరినీ అలరిస్తుందని యువ హీరో సుధీర్ బాబు అన్నారు. ఈ నెల 11న ఈ సినిమా విడుదలవుతుందని, విజయవంతం చేయాలని ప్రేక్షకులను కోరారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఎంవీపీ కాలనీ గాదిరాజు ప్యాలెస్‌లో బుధవారం హీరో సుధీర్‌బాబు విలేకరులతో మాట్లాడారు. ఈ చిత్రానికి అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వం వహించగా.. ఆర్ణ హీరోయిన్‌గా నటించినట్లు తెలిపారు. సాయి చంద్, సాయాజీ షిండేలు కీలకపాత్రలు పోషించారన్నారు. తండ్రి- కుమారుడి మధ్య ఎమోషన్స్‌ను ఈ సినిమా ప్రధానంగా ఆవిష్కరిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ సూపర్ హీరో నాన్నే అన్నారు. దీన్ని ఇతివృత్తంగా తీసుకుని ఇద్దరు తండ్రులు, ఒక కొడుకు చుట్టూ నడిచే ట్రయాంగిల్ లవ్ స్టోరీగా దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలిపారు. విశాఖ, విజయవాడ, హైదరాబాద్‌లలో ప్రీమియర్ షోలు వేస్తున్నట్లు తెలిపారు. ఫ్యాన్స్ తనని నవ దళపతిగా పిలుచుకోవడం ఆనందంగా ఉందన్న ఆయన.. సినిమాల నుంచి రిటైర్డ్ అయ్యాక విశాఖలో స్థిరపడాలనేది తన ఆకాంక్ష అన్నారు. అనంతరం ఫ్యాన్స్‌తో సమావేశమై సందడి చేశారు. పలువురు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిత్ర హీరో సుధీర్‌బాబు

అప్పన్న సేవలో సుధీర్‌బాబు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని బుధవారం సినీ హీరో సుధీర్‌బాబు దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు అష్టోత్తరం పూజ నిర్వహించి.. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదం, శేషవస్త్రాన్ని అధికారులు అందజేశారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

విశాఖ సిటీ: వీఎంఆర్‌డీఏ చేపట్టిన ప్రాజెక్టులు, ఇతర నిర్మాణాలను నిర్దిష్ట కాల పరిమితిలోగా పూర్తి చేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా బుధవారం ఆయన సిరిపురం జంక్షన్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. ఈ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్ట్ ప్రతినిధులకు చెప్పారు. నవంబర్ నెలాఖరు నాటికి వాణిజ్య సముదాయాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసుల విషయంలో సత్వరమే కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. దస్త్రాలను వేగవంతంగా క్లియర్ చేయాలని, ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఈ భవానీశంకర్, ఎస్‌ఈ బలరామరాజు, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్

సీ కయాకింగ్ జట్టు ఎంపిక

విశాఖ స్పోర్ట్స్: సీ కయాకింగ్, పెడ్లింగ్ రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. రుషికొండ తీరంలో బుధవారంతో ముగిసిన ఈ సెలక్షన్ ట్రయల్స్‌లో ఎంపికైన జట్టు.. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు ట్యుటికోరిన్‌లో జరిగే రెండో నేషనల్ సీ కయాకింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటుంది. సీనియర్ మెన్‌లో ఏడుగురిని, జూనియర్ బాలురలో 9 మందిని, సీనియర్ వుమెన్‌లో ముగ్గురిని, జూనియర్ బాలికల్లో ఇద్దరిని ఎంపిక చేశారు. జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో కనోయింగ్ కయాకింగ్ సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.



పోటీల్లో పాల్గొన్న కయాక్స్

ప్రజలకు చేరువగా.. తపాలా సేవలు



వాక్‌లో పాల్గొన్న పోస్టల్ శాఖ సిబ్బంది

బీచ్‌రోడ్డు: తపాలా శాఖ జాతీయ స్థాయిలో వారోత్సవాల్లో భాగంగా బుధవారం సాగరతీరంలో 'ఫిట్ పోస్ట్ ఫిట్ ఇండియా' పేరిట పోస్టల్ రిలే వాక్ నిర్వహించారు. ఈ వాక్‌ను విశాఖపట్నం పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ డి.ఎస్.యు.నాగేశ్వరరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ వారోత్సవాల్లో భాగంగా 200 మొక్కలను పోస్టాఫీసు ఆవరణాల్లో నాటినట్లు తెలిపారు. విశాఖపట్నం హెడ్ పోస్టాఫీస్, వాల్తేరు రైల్వేస్టేషన్ హెడ్ పోస్టాఫీస్, డాబాగార్డెన్స్ సబ్ పోస్టాఫీస్, మధురవాడ సబ్ పోస్టాఫీస్‌లో ప్రత్యేక ఆధార్ మేళాలు జరుగుతున్నట్లు చెప్పారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ కోమల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపిక

విశాఖ స్పోర్ట్స్: దక్షిణ మండల అంతర జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఈనెల 16 నుంచి ప్రారంభం కానుంది. నాగార్జున వర్సిటీలో జరగనున్న ఈ పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లాల నుంచి అండర్ 14 నుంచి అండర్ 20 వరకు నాలుగు కేటగిరీల్లో బాల బాలికలను జిల్లా అథ్లెటిక్ సంఘం ఎంపిక చేసింది. వీరంతా 16వ తేదీన ఉదయం 9 గంటలకల్లా ఏఎన్‌యూ గ్రౌండ్స్‌లో హాజరై వయస్సు ధ్రువీకరించుకోవాల్సి ఉంటుందని సంఘం కార్యదర్శి నారాయణరావు తెలిపారు. జూనియర్ మెన్‌లో పవన్‌కుమార్, శెట్టిలోహిత్, షేక్ బషీర్, కిరణ్‌కుమార్, వెంకటేష్, గోపాలకృష్ణ, నేతాజీ, శామ్యూల్‌రాజ్ ఎంపిక కాగా జూనియర్ వుమెన్‌లో నాగలక్ష్మి, భారతి, సాయి, పుష్ప ఆయా అంశాల్లో ఎంపికయ్యారు. యూత్ బాలురలో శేషు, జశ్వంత్, ఓంకార్, సాంబశివరావు, చంద్రశేఖర్, సింహాచలం ఎంపిక కాగా బాలికల్లో శైలజ, త్రిష, సాయివర్షిణి, అయేషా భాను, హాశిత, భావన ఎంపికయ్యారు. అండర్ 16 బాలురలో కిరణ్‌సాయి, సౌరభ్‌కుమార్, రాముడు ఎంపిక కాగా బాలికల్లో ప్రవల్లిక, సత్యసహస్రిక, తేజస్విని, బిందుహాసిని ఎంపిక కాగా పెంటాథ్లాన్‌లో కాంక్షశ్రీ, చైతన్య పాల్గొనున్నారు. అండర్ 14 బాలురలో కుమార్‌దొర, దివాకర్‌లు, బాలికల్లో బి.ఇషానా, జి.కావ్య, ఈ.సోనియా ట్రయాథ్లాన్‌లో పాల్గొనున్నారు.

ఎన్‌సీసీ చీఫ్ ఆఫీసర్‌గా విశ్వనాథం



పురస్కారం అందుకుంటున్న విశ్వనాథం

విశాఖ విద్య: ఎన్‌సీసీ చీఫ్ ఆఫీసర్‌గా అక్కయ్యపాలెం ఎన్జీజీవోస్ కాలనీ జీవీఎంసీ హైస్కూల్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎం.ఎస్.వి. విశ్వనాథం నియమితులయ్యారు. బుధవారం ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు ఎన్‌ఎన్‌సీసీ ఏపీ, టీఎస్ డైరెక్టర్ జనరల్ వి.ఎం.రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. చీఫ్ ఆఫీసర్‌గా గుర్తింపు ఇస్తూ అశోక్ భుజకీర్తితో సత్కరించారు. ఎన్‌సీసీ అధికారిగా విశేష సేవలు అందించిన విశ్వనాథంను చీఫ్ ఆఫీసర్‌గా నియమించటం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.పి.శ్రీనివాస్, బుల్లయ్య కళాశాల ఎన్‌సీసీ అధికారి మేజర్ బ్రహ్మానందరెడ్డి, ఏవీఎన్ కళాశాల ఎన్‌సీసీ అధికారి రామారావు తదితరులు అభినందనలు తెలిపారు.

చాపరాయి అందాలు చూద్దాం రారండి



పర్యాటకులతో చాపరాయి



రాత్రి పూట లైటింగ్‌తో..

డుంబ్రిగుడ: ప్రముఖ సుందర పర్యాటక కేంద్రం చాపరాయి అందాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పర్యాటకు లకు ఈ సీజన్‌కు రారామ్మంటోంది. ఉదయం మంచు దుప్పటితో పాల సంద్రంలా దర్శనమిస్తోంది. మధ్యాహ్నం పర్యాటకులతో కిటకిటలాడుతోంది. రాత్రి పూట విద్యుత్ దీపాలంకరణలో ధగధగలాడుతోంది.

వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



అనకాపల్లిలో ర్యాలీ చేస్తున్న వలంటీర్లు

- కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలుచేయాలి
- అనకాపల్లి, గాజువాకలో ర్యాలీలు

అనకాపల్లి/గాజువాక : రాష్ట్రంలో వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని.. ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీని తక్షణమే అమలుచేయాలని అనకాపల్లిలో ఏపీ ప్రజా గ్రామ, వార్డు వలంటీరు స్టేట్ అసోసియేషన్ జిల్లా నాయకులు వీవీ శ్రీనివాసరావు, గనిశెట్టి సత్యనారాయణ.. గాజువాకలో ఆంధ్రప్రదేశ్ వలంటీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి దీప్తి డిమాండ్ చేశారు. అనకాపల్లిలో సీఐటీయూ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా నెహ్రూచౌక్ వరకూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టగా పాతగాజువాకలో ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా 100 అడుగుల రోడ్‌లోని జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వలంటీర్లకు నెలకు రూ.10 వేల జీతం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని 100 రోజుల పాలనలో అమలుచేయలేదన్నారు. వలంటీర్ల నాలుగు నెలల బకాయి జీతాలు తక్షణమే విడుదల చేయాలని, బలవంతంగా రాజీనామా చేయించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఐదేళ్లపాటు ప్రజలకు సేవచేసిన వలంటీర్ల పట్ల ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి పనిచేశామని వారు గుర్తుచేశారు. ప్రభుత్వం తమ హామీని నిలబెట్టుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వలంటీర్ల సంఘాల నేతలు, సీఐటీయూ నేతలూ పాల్గొన్నారు.

సాక్షి Smart Economic Display Advertisement Feature



సాక్షి క్లాసిఫైడ్స్

Education

A.P. ఓపెన్ స్కూల్ 10th, 12th, ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల నుండి డిస్టెన్స్ B.A. B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA లకు పాస్ గ్యారంటీ గైడెన్స్. ఫోన్ : 99668 48898 [V- 786942]

Real Estate

HOUSE FOR SALE

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో వైజాగ్ నుండి శ్రీకాకుళం వెళ్ళే హైవేకి సమీపంలో 5 వెంచర్స్‌లో ఇళ్ళ స్థలాలు చ॥గ॥ 6,999/- నుండి 12,500/- వరకు. సంప్ర : 96661 69013 [V- 703]

Services

CHANGE OF NAME

I, Ravipalli Varaha Venkata Suresh S/o Ravipalli Surya Prakash Rao R/o 1-50, Balaji Nagar,Kothavalasa (mandal) Kothavalasa, Vizianagaram, Andhra Pradesh-535183, have changed my name to V V Suresh Ravipalli [UA-47819]

GOLD LOANS

లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12678]

Wanted

ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ. పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692. [M- 1185468]

ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి AGMS - చీఫ్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, LIC, టీచర్స్, రియల్ ఎస్టేట్, Retd. Govt & ఇతర ఎంప్లాయీస్ సంప్ర. Dr. సంజీవరావు ✆ 99892 45662 [B-4479]

ద్వారకానగర్‌లో గల ప్రముఖ SS Ventures కంపెనీ నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. 1) మార్కెటింగ్ మేనేజర్స్ : బేసిక్ శాలరీ 15,000/- + ఇన్సెంటీవ్స్ + కమీషన్, 2) సీనియర్ మేనేజర్స్ : బేసిక్ శాలరీ 18,000/- + ఇన్సెంటీవ్స్ + కమీషన్. ✆ : 89784 46704, 88862 22738 [V- 2697]

www.sakshi.com

CHANGE OF NAME

I ANGELINA ABEY (New Name), D/o. Abey Abraham Previously called ANGELINA ABEY ABRAHAM (Old Name), Resident of D.No.49-54-15/53/2, 1st Floor, Radha Krishna Nagar, Seethamadhara, North Extension, Visakhapatnam, - 530013, A.P., Now changed my name from ANGELINA ABEY ABRAHAM (Old Name) to ANGELINA ABEY (New Name). Henceforth I will be called as ANGELINA ABEY (New Name) for all purpose.

సెక్యూరిటీగార్డ్స్ జీతం:11,000, మధురవాడలో కూర్మన్నపాలెంలో ఆఫీస్‌బాయ్ & ప్యాకింగ్ హెల్పర్ 10,000,4 Weekof, PF, ESI బజాజ్ షోరూం ఫీల్డ్ మేనేజర్ VSP కావలెను. 9989454515, 8074444019 [T-1259036]

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024, 9640400073 [H-796284]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ; MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020, ఫోన్: 8332956773, 9000505509, ఇ-మెయిల్ ఐడి: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్, ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనార్థక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 12.11.2024 న "ఏక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 12-11-2024, ఉ॥ 11.00 గం.లకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 11-11-2024, సాయంత్రం గం॥ 4.00 లోపు

ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
M/s నాగసుధా & కో, ప్రొప్రయిటర్: శ్రీమతి. దాసరి శేషా రత్నం, భర్త: డి. కృపాచార్యులు మరియు హామీదారు: శ్రీ. దాసరి వేణుగోపాలరావు, తండ్రి: డి. కృపాచార్యులు	రూ. 398.43 లక్షలు	విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, కాపులుప్పాడ గ్రామం, జిరాయితీ మెట్ట పట్టా నెం.544, సర్వే నెం. 58/12 నందు శ్రీమతి దాసరి శేషారత్నం పేరున గల 402 చ॥గ॥ లేదా 336.124 చ॥మీ॥ స్థలం (వాస్తవంగా అందుబాటులో ఉన్న విస్తీర్ణం 308.64 చ॥గ॥). హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 25.00 లక్షలు	రూ. 2.50 లక్షలు
విజయనగరం జిల్లా, నెల్లిమర్ల ఎస్ఆర్ఓ, నెల్లిమర్ల మండలం, కొండగుంపం గ్రామం మరియు గ్రామపంచాయతీ, శ్రీ గృహ జ్యోతి వ్యాలీ అనే పేరు గల లేఅవుటు, సర్వే నెం.94/6, ప్లాట్ నెంబర్లు. 30,31,34 & 35 నందు 841.6 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం శ్రీమతి దాసరి శేషారత్నం పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం.			రూ. 18.04 లక్షలు	రూ. 1.90 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 08.11.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 9000505509

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, విశాఖపట్నం వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013591 కు తేది: 11.11.2024, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏమైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(Ebkray). వెబ్‌పోర్టల్ https://ebkray.in, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com/ support.ebkray@procure247.com

తేది: 05.10.2024, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్